# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906)

**తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్**

డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500027.

సర్క్యులర్ నెం.19/2019

తేది.18-03-2019

కామ్రేడ్,

## "హోలి పండుగ శుభాకాంక్షలతో"

ఎ.యు.ఎ.బి. పిలుపు మేరకు 3 రోజుల సమ్మె విజయవంతముగా ముగిసింది. దేశం మొత్తంలో 90% ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. అదే విధంగా తెలంగాణా రాష్ట్రంలో 82% ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. సమ్మె విజయవంతం చేయటానికి సహకరించిన ఉద్యోగులకు విప్లవాభివందనములు తెలియజేస్తున్నాను. కొందరు సనిగట్టుకొని సమ్మెను విచ్ఛిన్నం చేయటానికి ప్రయత్నించారు. అది క్షమించరాని తప్పు. వారి విజ్ఞతకే వదిలి వేస్తున్నాను. బి.ఎస్.ఎన్.ఎల్. సంస్థ మనుగడకే ప్రమాదము వాటిల్లుతున్నదని చెప్పినా వినని వారి గూర్చి చర్చించటము అనవసరము.

మన డిమాండ్లపై తేది. 24-02-2018 నుండి 31-01-2019 వరకు మనము అన్ని రకాలుగా ప్రయత్నించాము. ఎ.యు.ఎ.బి. నాయకులు పలుమార్లు అధికారులతో చర్చలు జరిపారు. గౌరవనీయులైన మంత్రి గారు, డాట్ అధికారులు, కార్పోరేట్ అధికారులు ఇచ్చిన హామీలను విశ్వసించటము తప్పని తెలిసింది.

సమ్మె విషయానికి వెలితే తెలంగాణా రాష్ట్రంలో మంచి స్పందన వచ్చింది. నల్లగొండ జిల్లాలో 99% సమ్మె విజయవంతం అయ్యింది. అన్ని ఎస్.ఎస్.ఎ. హెడ్ క్వార్టర్స్‌లలో ఉద్యోగులు చూపిన స్పందన మరువరానిది. కొన్ని జిల్లాలలో ర్యాలీలు, గేట్ సమావేశాలు, కూడా నిర్వహించి, ప్రజల సహకారాన్ని కోరారు. బి.ఎస్.ఎన్.ఎల్. పరిస్థితిని సవివరంగా తెలియజేయటం కూడా జరిగింది. వారందరికి ధన్యవాదములు.

తేది. 20-2-2019న ఎ.యు.ఎ.బి. నాయకులు సమావేశమై సమ్మె జరిగిన పరిస్థితిని సమీక్షించారు. మరియు సమ్మెను విజయవంతము చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతు భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్దేశించారు.

1. తేది. 06-03-2019 న పి.ఎం.ఒ. ఆఫీసుకు ర్యాలీగా వెళ్లుట, (జమ్ము కాశ్మీరులో నెలకొన్న ఉధృత పరిస్థితుల కారణంగా ర్యాలీని తేది. 05-04-2019కి వాయిదా వేశారు. ఇపుడు ఈ ర్యాలీ సంచార్ భవన్ వరకు జరుపనున్నారు.)
2. 28-2-2019 లోగా తమ తమ ప్రాంతాలలోని గౌరవనీయులైన లోక సభ సభ్యులకు మన సమస్యలపై మెమోరాండము నిచ్చుట.
3. గౌరవనీయులైన ప్రధాన మంత్రి గారికి మరియు కమ్యూనికేషన్‌ల మంత్రి గారికి 'ట్విట్టర్' ద్వారా మెస్సేజ్‌లనిచ్చుట. మరియు
4. కమ్యూనికేషన్‌ల మినిష్టరుగారు పర్యటించు ప్రదేశాలలో కలిసి మన సంస్థను కాపాడుతు, న్యాయమైన కోర్కెలను పరిష్కారించాలని కోరుట.

మూడు రోజుల సమ్మె ఏమి సాధించామనేది ముఖ్య ప్రశ్నగా యుంటుంది. కామ్రేడ్, మనము చేసిన సమ్మె చరిత్రాత్మకమైనది. బి.ఎస్.ఎన్.ఎల్.ను రక్షించుకుంటామనే నమ్మకము కలిగింది. మరియు భవిష్యత్తులో జరుగు కార్యక్రమాలు విజయవతం చేసుకోగలమన్న నమ్మకం కలిగింది. ఫైనాన్షియల్‌గా లాభం రాక పోవచ్చు మన కార్మికులు మూడు రోజులు జీతాన్ని వదలుకున్నా, సంస్థ పటిష్ఠతకు పాటుపడతారనే నమ్మకము బలంగా మారింది. అది చాలు, మన సమ్మెకు కేంద్రం ట్రేడ్ యూనియన్‌లు, పెన్షనర్స్ అసోసియేషన్‌లు, మద్ధతు పలికారు వారికి ధన్యవాదములు.

ప్రస్తుత పరిస్థితులలో పెద్దగా మార్పులేదు. తేది. 21-02-2019 న డిజిటల్ కమీషన్ సమావేశము జరిగింది. దాని గూర్చి మనము పెద్దగా ఆశలు పెట్టుకోలేదు. పాలసీ నిర్ణయము ప్రకారము వి.ఆర్.ఎస్.ను తనంతట తానే ముందుంచినది. వి.ఆర్.ఎస్.కు డబ్బులు బాండ్‌ల ద్వారా కూడబెట్టి, దాని ఆధారంగా వి.ఆర్.ఎస్.ను గుజరాత్ మాడల్‌గా ఇవ్వాలని, ఉద్యోగుల సంఖ్యను తగ్గించాలని సూచించినది. అది అమలు కావడము అంత సులభము కాదు. బి.ఎస్.ఎన్.ఎల్.లో ప్రస్తుతము 1.76 లక్షల ఉద్యోగులున్నారు. వచ్చే కొన్ని సం॥లలో చాలా మంది ఉద్యోగులు పదవి విరమణ చేస్తారు కావున బి.ఎస్.ఎన్.ఎల్.పై బారము తగ్గుతుందని అభిప్రాయపడింది.

ఒక వేళ వి.ఆర్.ఎస్.ను ప్రవేశపెట్టినచో బి.ఎస్.ఎన్.ఎల్. కు రూ. 6365 కోట్లు అవసరము గా ఉంటుందని చెప్పుతూ పైన చెప్పిన విధంగా 10 సంవత్సరాల బాండ్ పద్ధతి అవలంభించాలని సూచించినది. కానీ ఈ విషయాన్ని కార్పోరేటు అధికారులు యూనియన్‌లతో చర్చించ లేదు. పేపర్లలో వార్త వచ్చిందంటే గుర్తించాలి. 4జి స్పెక్ట్రమ్‌ను కేటాయించుటకు 14,000 కోట్లు అవసరమని చెప్పుతు దానిపై ప్రభుత్వ సహాయము గూర్చి స్పష్టత ఇవ్వలేదు. దానిపై సలహాలకు గూర్చి "ట్రాయ్" ని అడగాలని మాత్రము చెప్పారు. ఎందుకంటే "ట్రాయ్" విధానాలు బి.ఎస్.ఎన్.ఎల్.కు వ్యతిరేకంగా యుంటవి. వారి విధానాలు ప్రైవేటు ఆపరేటర్లకందరికి సహాయకారిగా ఉంటాయని తెలుసు. రిలయన్స్ జియో స్వంత పెట్టుబడులు పెట్టకుండా బ్యాంక్ లోనులతోనే నడుస్తుందని గుర్తించాలి. ఇది "ట్రాయ్" వారి నిర్వాకము. రూ. 13,000 కోట్ల అప్పుతో బి.ఎస్.ఎన్.ఎల్. యున్నది. మన వద్ద ఒక లక్ష కోట్లవిలువ చేసే భూములున్నాయి (14,000 ఎకరాలు)మరి వాటిపై బి.ఎస్.ఎన్.ఎల్.కు సహాయము చేయవచ్చునే ఆలోచన డిజిటల్ కమీషన్‌కు రాకపోవటము దురదృష్టకరము. కనీసము బ్యాంకు లోన్ తీసుకుందామనుకుంటే దానిని కూడా డాట్ అధికారులు సహకారము చేయుట లేదు. బి.ఎస్.ఎన్.ఎల్.ను ఏర్పాటు చేసిన ఈ ప్రభుత్వమే దానిని ఆదుకుందామనే ఆలోచన లేక పోవటము బాధాకరము. శ్రీ రామ్ విలాస్ పాశ్వాన్ గారి అధ్యక్షతన గ్రూప్ ఆఫ్ మినిష్టర్లు సెప్టెంబర్ 2000లో నిర్ణయించిన ఫైనాన్షియల్ వయాబిలిటీ నిబంధనను కూడా గౌరవించుట లేదు. బి.ఎస్.ఎన్.ఎల్. ఆవిర్భావం జరిగినపుడు ఈ ప్రభుత్వమే ఒక వేళ బి.ఎస్.ఎన్.ఎల్. ఆర్థిక ఇబ్బందులలో యున్నపుడు ఆదుకుంటుందని చెప్పిన, ఒప్పందము కాగితాలకే పరిమితమైనది. బి.ఎస్.ఎన్.ఎల్. ఏర్పడిన 18 సం॥లలో ప్రభుత్వము ఆర్థిక సహాయాన్ని అందించలేదు. గమనించాలి. ఈ విధంగా అన్ని రకాలుగా బి.ఎస్.ఎన్.ఎల్. ను మూసివేయాలనే తలంపునకు వచ్చిందనే ఆలోచనతో, చర్చల తర్వాత 3 రోజుల సమ్మె చేసి హెచ్చరిక చేశాము.

ఇక, 3వ పి.ఆర్.సి./వేజ్ రివిజన్‌పై డిజిటల్ కమీషన్ పెదవివిప్పలేదు. పెన్షన్ రివిజన్, పెన్షన్ కంట్రి బ్యూషన్ ఆన్ యాక్చువల్ బేసిక్, 2వ పి.ఆర్.సి.లో పరిష్కారము కాని సమస్యలు పెద్దగా చర్చకు రాలేదని తెలిసింది. మన మనోస్థైర్యాన్ని దెబ్బతీయుటకు బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ పథకము ప్రకారము, బి.ఎస్.ఎన్.ఎల్.లో డబ్బులు లేవని, రెవెన్యూ తగ్గిందనే నెపంతో ఈ నెల జీతాలు ఇచ్చుటలో పేచీ పెట్టింది. మరి కార్పోరేటు ఆఫీసు, ఒరిస్సా, జమ్ము కాశ్మీర్, కేరళలలో ఎందుకు పే చేశారు? దీనికి సమాధానం ఇవ్వక పోగా, సి.ఎం.డి. గారిని అడిగితే డైరెక్టర్ (హెచ్.ఆర్) దగ్గరికి వెళ్లమంటారు. వారి దగ్గరికి వెళ్లితే సి.ఎం.డి.ని అడుకుమంటారు. మరి కంపెనీలో డబ్బులు లేనపుడు క్రొత్తగా అవసరం లేని ఎక్విప్‌మెంట్ ను ఎందుకు కొంటున్నారో తెలియదు. విదేశాలకు ఎందుకు వెళు _న్నారో అంతకంటే తెలియని పరిస్థితిని సృష్టిస్తున్నారు. పై అధికారుల రిటైర్‌మెంట్‌లు దగ్గరలో యున్నవి. కావున కాలాన్ని గడుపుతున్నారనే విమర్శ గట్టిగా వచ్చింది.

యూనియన్‌లలో చర్చించకుండా పదవి వరమణ వయస్సును తగ్గించాలనేది పేపర్లలో, సోషియల్ మీడియాలో వచ్చి ఉద్యోగులను భయభ్రాంతులకు గురి చేస్తున్నది. మనమేమో బదిలీలు, ప్రమోషన్ల పరిస్థితులపై కొట్టుమిట్టాడుతున్నాము. పై అధికారులు / ప్రభుత్వము బి.ఎస్.ఎన్.ఎల్.ను ఎంత తొందరగా మూసివేయాలనే ఆలోచనలో ఉన్నట్లు పై పరిస్థితులు తెలుపుతున్నవి. గమనించాలి.

అందుకే కామ్రేడ్ మనము బి.ఎస్.ఎన్.ఎల్. సంస్థను కాపాడుటకు పోరాటాలు మొదలు పెట్టాము. బి.ఎస్.ఎన్.ఎల్. సంస్థ ఉంటేనే గదా 3వ పే రివిజన్ వచ్చేది. మరియు మిగతా డిమాండ్లు పరిష్కారం కాగలవని గుర్తించాలి. బేషాజాలకు వెళ్ళితే అసలుకే మోసమని గుర్తెరగాలి. కొందరు మిత్రులు ఇవన్నియు మాకేమీ అవసరం లేదని ఎ.యు.ఎ.బి. నాయకులు డ్రామాలు చేస్తున్నారని ప్రచారం చేయుట విచారకరం. వాస్తవాలను గ్రహించి మనందరము ఒకే త్రాటిపైకి రావాలి. మరియు బి.ఎస్.ఎన్.ఎల్.ను కాపాడుటకు కంకనం కట్టుకోవాలి.

ఫిబ్రవరి 2019 కాలానికి జీతాలు రావడం ఆలస్యం జరిగినది. ఇదివరకు ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి బి.ఎస్.ఎన్.ఎల్. చరిత్రలో రాలేదు. ఉద్యోగులు చాలా దిగ్భ్రాంతికి గురైనారు. మేనేజ్‌మెంట్ వైఖరిని ఖండిస్తున్నాను. దానికి కారణాలు తెలుసుకొనుట చాలా అవసరము. బి.ఎస్.ఎన్.ఎల్.కు వచ్చే రెవెన్యూ గత నెలలో 24 వేల కోట్ల నుండి 17 వేల కోట్లకు పడిపోయింది. బ్యాంక్ లోన్ తీసుకుందామంటే డి.ఒ.టి. అనుమతించుట లేదు. ప్రభుత్వ సహాయము అందకన్నా లేదు. ఉద్యోగుల జీతాలలో రికవరీ అవుతున్న సొసైటీ, బ్యాంక్ లోన్, ఎల్.ఐ.సి, జి.పి.ఎఫ్., ఇ.పి.ఎఫ్.లు గత 3 నెలల నుండి సంబంధిత అకౌంట్స్‌కు వెళ్లుట లేదు. దీని వల్ల ఉద్యోగులలో అభద్రతా భావం కల్గింది. దీనిపై ఎ.యు.ఎ.బి. నాయకులు వరుసగా సి.ఎం.డి. గారితో పలుమార్లు చర్చలు జరపడం జరిగింది. దాని తర్వాత డి.ఒ.టి నుండి మనకు రావలసిన 2500 కోట్ల రూపాయలలో 500 కోట్లు 14-03-2019 న ఇవ్వడం జరిగింది. అప్పటి వరకు మన దగ్గర ఉన్న రెవెన్యూ 251 కోట్లు కావున తేది. 15-3-2019న ఫిబ్రవరి నెల జీతాలు రావడం జరిగింది. అదే విధంగా పై చెప్పిన రికవరీలు కూడా జనవరి 2019 వరకు వచ్చినట్టుగా తెలిసింది. బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్, 3 రోజుల సమ్మె చేసినామనే కారణంగా అసోసియేషన్ల నాయకులకు

ఎఫ్.ఆర్.17(ఎ)లు జారీ చేసినది. కానీ ఎ.యు.ఎ.బి. నాయకులు సి.ఎం.డి. గారితో చర్చిస్తూ తమ నిరసనను కూడా తెలియజేశారు. అది మన సి.డి.ఎ. రూల్స్ 2006లో పొందుపర్చలేదు. కావున నాయకులకు ఇచ్చిన ఎఫ్.ఆర్. 17(ఎ)ని ఉపసంహరించుకోవాలని కోరినారు. ఈ విషయాన్ని పరిశీలిస్తామని అధికారులు తెలియజేశారు.

మనము మొదటి నుండి చెప్పుతున్నాము. బి.ఎస్.ఎన్.ఎల్.ను భలోపేతం చేయాల్సిన అవసరం మనందరిపై ఉన్నది. ప్రభుత్వమేమో బి.ఎస్.ఎన్.ఎల్.ను మూసివేయాలని ఆలోచనలో ఉన్నది. ఎట్టి పరిస్థితులలో మనందరం ఐక్యమత్యంతో ఉండాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నది. బి.ఎస్.ఎన్.ఎల్.లో మనం పనిచేయడానికి సిద్దంగా వున్నాము. కానీ దానికి కావలసిన వనరులు కల్పించుటలో ప్రత్యేకించి డి.ఒ.టి అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తూ, బి.ఎస్.ఎన్.ఎల్. అధికారులను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. గౌరవనీయులు పండిట్ జవహర్‌లాల్ గారు పి.ఎస్.యు.లను ఆదునిక దేవాలయాలుగా అభివర్ణించారు. కానీ తరువాత వచ్చిన ప్రభుత్వాలు ప్రైవేట్ రంగాలకు (కార్పోరేట్) పెద్దపీట వేస్తున్నారు. ఈ ప్రభుత్వం మొత్తంగా మూసివేయాలనే ఆలోచనలో యున్నదనేది స్పష్టమైంది. ఈ ప్రభుత్వపు ఆలోచన, సిద్ధాంతము ఏమనగా, "ప్రభుత్వ రంగ సంస్థలు పుట్టింది చనిపోవడం కోసమే".

2. తేది. 05-04-2019న ఢిల్లీలో సంచార్ భవన్ మార్చ్‌ను నిర్వహించాలని ఎ.యు.ఎ.బి. నాయకులు నిర్ణయించారు. దీనికి ముఖ్య కారణం మన పెండింగ్ సమస్యలైన 3వ పి.ఆర్.సి., బి.ఎస్.ఎన్.ఎల్.కు 4జి స్పెక్ట్రంను కేటాయించుట, పెన్షన్‌కు సంబంధించిన సమస్యలు పరిష్కారం చేసుకొనుటకు ప్రభుత్వంపై వత్తిడి తేవాలని నిర్ణయంతో సంచార్ భవన్ మార్చ్ నిర్వహించబోతున్నారు. కావున జిల్లాల నుండి కామ్రేడ్లు అధిక సంఖ్యలో పాల్గొనాలని కేంద్ర యూనియన్ పిలుపునిచ్చింది. మీ మీ జిల్లాల నుండి ఎంత మంది హాజరవుతున్నారో 2, 3 రోజులలో సర్కిల్ మరియు కేంద్ర యూనియన్‌కు తెలియజేయ కోరుచున్నాను.

3. తేది. 21-02-2019న నల్గొండ జిల్లా అత్యవసర కార్యవర్గ సమావేశము కా॥ లక్ష్మీనారాయణ రెడ్డి గారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశములో కా॥ వాసు గారు జిల్లా కార్యదర్శి పదవికి రాజీనామా చేసిన దానిని కార్యవర్గం ఆమోదించి, వారి స్థానంలో కా॥ వి. సుధాకర్ రెడ్డి టి.టి. గారిని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా కార్యవర్గంలో ఏదో కారణాలతో ఖాళీలుగా ఉన్న పదవులను కూడా కొత్త వారితో నియమించడం జరిగింది. ఈ సమావేశాలకు సర్కిల్ కార్యదర్శి, కా॥ జి. కృష్ణారెడ్డి ఎ.సి.ఎస్., కా॥మైకేల్, ఆర్గనైజింగ్ కార్యదర్శి మరియు జిల్లాలోని బ్రాంచ్ కార్యదర్శులు, ఎ.ఐ.జి.ఇ.టి.ఒ.ఎ. జిల్లా అధ్యక్షులు, కా॥ మోహన్ రావు, కా॥ జగన్నాధరెడ్డి గార్లు కూడా హాజరైనారు. సర్కిల్ కార్యదర్శి మాట్లాడుతూ కా॥ జి. కృష్ణారెడ్డి గారు ఎన్.ఎఫ్.టి.ఇ.కి చేసిన సహాయానికి కృతజ్ఞతలు చెప్పారు. అదే విధంగా సభ్యులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం జరిగింది. కా॥ లక్ష్మీనారాయణ రెడ్డి గారి వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

4. తేది. 20-01-2019న నిర్వహించిన జె.టి.ఓ. పరీక్షలో దేశం మొత్తంలో 197 మంది అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు. తెలంగాణ రాష్ట్రం నుండి ముగ్గురు అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు. వారికి తెలంగాణ సర్కిల్ శుభాకాంక్షలు తెలియచేస్తున్నది.

5. 2017 -18 సంవత్సరానికి సంబంధించిన ఖాళీలకు జె.టి.ఓ. పరీక్ష తేది. 28-04-2019న జరగనున్నది. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ తేది. 01-03-2019 నుండి మొదలై 25-3-2019 వరకు పూర్తి అవుతున్నది.

6. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి సారిగా కారుణ్యా నియమకాలకు (సి.జి.ఎ) హెచ్.పి.సి. జరిగింది. దానిలో ఖాళీలు ఉన్న మేరకు అభ్యర్థులు నియమించబడినారు. సుమారుగా 50కి పైగా అప్లికేషన్లు రిజక్టు అయినవి.

7. జె.ఇ. పరీక్ష ఆఫ్‌లైన్‌లో జరిపించడానికి కేంద్ర యూనియన్ కృషి చేస్తున్నది. దాని వల్ల ముందుగా వెలువడినట్లుగా పరీక్ష తేదీలలో మార్పులు జరుగును. అదే విధంగా టెలికం టెక్నీషియన్ పరీక్ష జరుపమని ఎస్టాబ్లిష్ మెంట్ బ్రాంచ్ వారు రిక్రూట్‌మెంట్ సెక్షన్‌కు తెలియజేశారు. కావున తొందరలో పరీక్ష జరుగు తేదీలు తెలియగలవు.

ఉద్యమాభివందనములతో...

(ఎ.రాజమౌళి)

సర్కిల్ కార్యదర్శి,

తెలంగాణ సర్కిల్, హైదరాబాద్.